www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 21 ఫిబ్రవరి 2023
5
కాకినాడ



ఏలేశ్వరం ఆర్టిసి డిఎంగా సత్యనారాయణ


నూతన డిఎంకు స్వాగతం పలుకుతున్న కార్మిక నాయకులు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏపీఎస్ఆర్టిసి ఏలేశ్వరం డిపో మేనేజర్గా జివివి.సత్య నారాయణ సోమ వారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత డిఎం పదోన్నతిపై విజయ నగరం రీజియన్కు బదిలీపై వెళ్లారు. నూతన డిఎంకు కార్మిక సంఘాల నాయకులు భీమన సూరిబాబు, కేఆర్.బాబు. డి.త్రిమూర్తులు, జివి రామా రావు, ఎస్ఎస్ నారాయణ, కె.ప్రవీణ్, జిఎస్.నారాయణ, జిఎన్ అప్పల రాజులు స్వాగతం పలికారు.


పిఆర్ జూనియర్ కళాశాల వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఎంఎల్సి ఎన్నికల్లో అధికార దుర్వినియోగం

- సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ డిమాండ్

ప్రజాశక్తి - కాకినాడ

ఉత్తరాంధ్ర, రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్సి ఎన్నికల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న ఎస్వీఆర్ఐటి కడప రీజనల్ జాయింట్ డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి, ఆంధ్ర యూనివర్సిటీ ఉపకులపతి పివిజిడి ప్రసాద్ రెడ్డిలను విధుల నుంచి తొలగించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ కాకినాడ కమిటీ ఆధ్వర్యంలో బాల చెరువు సెంటర్లో పి.ఆర్ జూనియర్ కళాశాల గేటు ఎదురుగా నిరసన తెలియ జేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కాకినాడ నగర కార్యదర్శి ఎం.గంగా సూరి బాబు, జిల్లా సహాయ కార్యదర్శి జి.దినేష్కుమార్లు మాట్లా డుతూ రాష్ట్రంలో శాసనమండలి ఎన్నికల నోటిఫికేషన్తో ఎన్నికల కోడ్ ప్రారంభమైందన్నారు. ఈ ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం ప్రచారంలో పాల్గొంటూ ఎన్నికల నిబంధనలవారిని తుంగలో తొక్కుతున్న ఆర్జెడి ప్రతాపరెడ్డిని, ఆంధ్ర యూనివర్సిటీ ఉపకులపతి పివిజిడి ప్రసాదరెడ్డిని విధులు నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు ప్రజలకు సేవ చేసేవారిగా ఉండాలని అధికారంలో ఉన్న ప్రభుత్వానికి, పార్టీకి సేవ చేస్తున్నారని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని విమర్శించారు. ఎన్నికల వేళ రాష్ట్ర ప్రభుత్వం ఎస్వీఆర్ఐటి కడప ఆర్జెడి ప్రతాపరెడ్డికి ఆగమేఘాల మీద కడప జిల్లాకు తీసుకువచ్చారని, దానికి కారణం కేవలం ఎన్నికల లబ్ది కోసమే ప్రతాపరెడ్డిని రాయలసీమ జిల్లాలకు కేటాయించారని విమర్శించారు. ఆంధ్ర యూనివర్సిటీ వీసీగా ఉన్న పీవీ ప్రసాద్ రెడ్డి ఇప్పటికే మునిసిపోయినప్పటికి వీసీగా మరొక్కసారి నియమించడానికి కారణం ఎన్నికల లబ్ది పొందాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని విమర్శించారు. కడపలో ప్రతాప్ రెడ్డి చేస్తున్న అరాచకాలపై ఇప్పటికే ప్రశ్నిస్తుండగా, ఆదివారం విశాఖపట్నంలో ఒక ప్రైవేటు హోటల్లో వీసి ప్రసాద్ రెడ్డి ప్రైవేటు డిగ్రీ కళాశాలల కరస్పాండెంట్లతో ఎన్నికల ప్రచారం కోసం సమావేశం నిర్వహించడం దారుణమన్నారు .ఈ సమావేశానికీ వైసీపీ నాయకులు హాజరయ్యారన్నారు. కావున ఎన్నికల నిబంధనలను అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఇద్దరిని కూడా విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర నాయకులు, పిఆర్ కళాశాల నాయకులు కప, మహి, జాను, రాజేష్,రాజ్ కుమార్, ప్రణయ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఎంఎల్సి అభ్యర్థుల ఖరారు

- స్థానిక సంస్థల కోటా నుంచి కుడుపూడి సూర్యనారాయణ

- గవర్నర్ కోటాలో కాకినాడకు చెందిన కర్రి పద్మశ్రీ

- ఎంఎల్ఎ కోటా నుంచి బొమ్మి ఇజ్రాయిలు ఎంపిక


కుడుపూడి సూర్యనారాయణ　కర్రి పద్మశ్రీ　బొమ్మి ఇజ్రాయిల్

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

స్థానిక సంస్థలు, ఎంఎల్ఎ, గవర్నర్ కోటాల ఎంఎల్సి అభ్యర్థుల పేర్లను అధికార వైసిపి సోమవారం ప్రకటించింది. మొత్తం 18 ఎంఎల్సి స్థానాల్లో అభ్యర్థుల పేర్లను ప్రకటించగా వీరిలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నుంచి ముగ్గురికి అవకాశం దక్కింది. స్థానిక సంస్థల కోటా నుంచి బిసి సామాజిక వర్గానికి చెందిన అమలాపురం పట్టణం సూర్యనగర్లో నివాసముంటున్న కుడిపూడి సూర్యనారాయణరావును అభ్యర్థిగా ఖరారు చేశారు. ఎంఎ, బిఎల్ చదివిన సూర్యనారాయణరావు విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీలో విద్యార్థి సంఘం నాయకుడుగా పనిచేశారు. అమలాపురం కోర్టులో న్యాయవాదిగా, బార్ అసోషియేషన్ అధ్యక్షుడిగా సేవలందించారు. ఆయన తండ్రి గోపాలకృష్ణ గోఖలే పోలీసు ఉన్నతాధికారిగా సేవలు అందించారు. భార్య డాక్టర్ విజయ వైద్య శాఖలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు. ఆయన ప్రస్తుతం ఉభయ తెలుగు రాష్ట్రాల శెట్టిబలిజ మహానాడు కన్వీనర్గా ఉన్నారు. టిడిపి హయాంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్గా పనిచేశారు. గతంలో బిఎస్పి, ప్రజారాజ్యం పార్టీల తరుపున అమలాపురం స్థానం నుంచి ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. కొంతకాలం బిజెపిలో పని చేసి అనంతరం వైసిపిలో చేరారు. గవర్నర్ కోటాలో రాష్ట్రంలో ఇద్దరికి అవకాశం దక్కింది. వీరిలో కాకినాడ జగన్నాయకపూర్ ప్రాంతానికి చెందిన కర్రి పద్మశ్రీ ఉన్నారు. మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన ఆమె ఇటీవలే వైసిపిలో చేరారు. ఆమె భర్త కర్రి నారాయణరావు వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఉన్నత విద్యను అభ్యసించిన ఆమె జాతీయ మత్స్యకార మహిళా అధ్యక్షురాలుగా, అలాగే రాష్ట్ర మత్స్యకార సంక్షేమ సమితి మహిళా అధ్యక్షురాలిగా పని చేస్తున్నారు. ఎంఎల్ఎల కోటా నుంచి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడి గ్రామానికి చెందిన బొమ్మి ఇజ్రాయిల్ పేరును ఖరారు చేశారు. ఎస్సి సామాజిక వర్గానికి చెందిన ఆయన గతంలో ఎంఆర్పిఎస్ జిల్లా నాయకునిగా పని చేశారు. 2020లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గోడి గ్రామం నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. ఎన్నికలు లేకుండా పదవి పొందే అవకాశం రావడంతో ఎంఎల్సి పదవుల కోసం అనేకమంది పోటీపడి భంగపడ్డారు. ఈ ఏడాది ఎంఎల్సిగా ఎన్నికైతే 2029 వరకు వారు ఆ పదవిలో కొనసాగే అవకాశముంది. 2024 ఎన్నికల్లో పార్టీ గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా ఆరేళ్లపాటు ఎంఎల్సి పదవిలో కొనసాగవచ్చు. ఈ నేపథ్యంలోనే పలువురు సీనియర్ నేతలు వీటి కోసం పోటీ పడి నిరాశ చెందారు.

మత్స్యకారుల అభ్యున్నతికి కృషి

పార్టీ విజయమే ధ్యేయంగా పనిచేస్తాం : ఎంఎల్సి కర్రి పద్మశ్రీ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

వాడబలిజ మత్స్యకారులను గుర్తించి ఎంఎల్సి పదవి ఇచ్చిన సీఎం జగన్మోహన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషిచేసి బహుమతిగా అందజేస్తామని ఎంఎల్సి కర్రి పద్మశ్రీ తెలిపారు. గవర్నర్ కోటాలో ఎంఎల్సి పదవి దక్కించుకున్న కర్రీ పద్మశ్రీ సీఎం జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి ఆవిర్భావం నుంచి పార్టీని అంటూ పెట్టుకుని ఉన్నందుకు సీఎం జగన్మోహన్ రెడ్డి మత్స్యకారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, తనకు పదవిని ఇవ్వడంపై కృతజ్ఞతలు తెలియ జేశారు. ఎంఎల్సి వచ్చేందుకు ప్రధానంగా కృషిచేసిన మిధున్ రెడ్డికి, ఎంఎల్ఎ కురసాల కన్న బాబుకి, వంగా గీత , కాకినాడ సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపు తున్నానని, పార్టీ బలో పేతానికి ప్రతి ఒక్కరితో కలిసి, వచ్చే ఎన్నికల్లో విజయమే ధ్యే యంగా పనిచేస్తానని ఆమె తెలిపారు.


సిఎం జగన్కు పుష్పగుచ్ఛం ఇస్తున్న పద్మశ్రీ


కాకినాడలో కేక్కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న వైసిపి నాయకులు

పద్మశ్రీ ఎంపికపై వైసిపి శ్రేణుల సంబరాలు

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడకు చెందిన వైసిపి మహిళా నాయకురాలు కర్రి పద్మశ్రీకి గవర్నర్ కోటాలో ఎంఎల్సి సీటు లభించడంపై వైసిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. వైసిపి నగర కార్యాలయంలో . కేకు కట్ చేసి, బాణసంచా కాల్చి, ముఖ్యమంత్రి జగన్, సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డికి అనుకూలంగా నినాదాలు చేశారు ఈసందర్భంగా కౌడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, మాజీ మేయర్, వైసీపీ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, పసుపులేటి విజయలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు.


ఉప్పాడ కొత్తపల్లిలో ఇజ్రాయిల్ ఎంపికపై హర్షం వ్యక్తం చేస్తున్న మాదిగ యువత

ఇజ్రాయిల్కు ఎంఎల్సి పదవిపై హర్షం

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన బొమ్మి ఇజ్రాయిల్కు సిఎం జగన్మోహన్ రెడ్డి ఎంఎల్ఎ కోటాలో ఎంఎల్సి పదవి ఇవ్వడంపై మండల మాదిగ యువత హర్షం వ్యక్తం చేసింది. సోమవారం నిర్వహించిన సమావేశంలో తోమాంద్ర సురేష్ మాట్లాడుతూ 70 ఏళ్ల రాజకీయ చరిత్రలో కొనసీమలో మాదిగలకు సము చిత స్థానం కల్పించిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది వైసిపీయే అన్నారు. బొమ్మి ఇజ్రాయిల్కి ఎఎంఎల్సి ఇవ్వడం హర్షణీయ మన్నారు. కార్యక్రమంలో తాతపూడి సూర్య ప్రకాష్రావు, ఉప్పలగుప్త దేవానందం, పలేటి ప్రేమ సాగర్, రవి మోర్త, ఏడిద తాతాజీ, దానీ కిరణ్, వేమగిరి నాని, సత్యనారాయణ, హేమంత్, సత్తిబాబు పాల్గొన్నారు.

నేడు గృహ సారథుల సమావేశం

ప్రజాశక్తి - కాజులూరు

గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు చేయవలసిన కార్యక్రమాలపై అవగాహన కల్పించడానికి గొల్లపాలెంలో ఈనెల 21వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు గృహ సారథులకు సమావేశం ఏర్పాటు చేశారని జడ్పిటిసి వనుము వెంకట సుబ్బా రావు సోమవారం తెలిపారు. సోమవారం ఆర్యవటంలో సుబ్బారావు విలేకరులతో మాట్లాడుతూముఖ్య అతిథిగా రాష్ట్ర బీసీ సంక్షేమ సమాచార సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ హాజరవుతున్న సమావేశానికి సర్పంచ్లు, ఎంపి టిసిలు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.

ఇకెవైసి నమోదు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - కాజులూరు

ఈకేవైసీ నమోదును వెంటనే పూర్తి చేయాలని ఎఒ వి.అశోక్ కోరారు. సోమ వారం మండలంలోని పలు రైతు భరోసా కేంద్రాల్లో ఈకేవైసీ నమోదును పరిశీలిం చారు. రబీలో ప్రభుత్వ పథకాలు పొందేం దుకు, ధాన్యం అమ్మకాలకు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలుకు తప్పనిసరిగా ఈకేవైసి నమోదు చేసుకోవాలన్నారు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలకు ఇది వర్తి స్తుందన్నారు. మండ లంలో ఇప్పటి వరకు 86శాతం ఈకేవైసీ నమోద అయిందని, మిగిలిన 14 శాతం ఈ నెల 25వ తేదీ లోగా రైతులు, కౌలు రైతులు నమోదు చేయించు కోవాలని ఎఒ అశోక్ కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది శిరీష, రామకృష్ణ, నాగేంద్ర, కనకదుర్గ, పోతు ప్రసాద్, సురేష్, ప్రకాష్, ప్రసన్న, దుర్గాప్రసాద్, ఓలేటి ప్రసాద్ పాల్గొన్నారు.


సమీక్షా సమావేశంలో పాల్గొన్న జెసీ ఇలాక్కియా, అధికారులు

ఎంఎల్సి ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి - కాకినాడ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థానిక సంస్థల ఎంఎల్సి ఎన్నికల నిర్వహణకు పగడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు శాసన మండలి తూర్పు గోదావరి స్థానిక సంస్థల నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టరు ఎస్ ఇలాక్కియా, సహాయ రిటర్నింగ్ అధికారి డిఆర్ఓ కె.శ్రీధర్ రెడ్డి రాష్ట్ర ఎన్నికల సంఘం సిఇఒ ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. సోమవారం అమరావతి నుండి శాసనమండలి ఎన్నికల నిర్వహణకు వివిధ జిల్లాల్లో చేపట్టిన ఏర్పాట్లపై ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈవో ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి ఎస్ ఇలాక్కీయ మాట్లాడుతూ జిల్లాలో ఎంఎల్సి ఎన్నిక సమయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పగడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. ఎటువంటి శాంతి భద్రతల సమస్య తలత్తకుండా అవసరమైన చోట పోలీస్ ఫోర్సును ఉపయోగిస్తున్న తెలిపారు. ఇప్పటివరకు కూడా ఎటువంటి నామినేషన్లు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు దాఖలు కాలేదని ఇలాక్కియా రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈవో దష్టికి తీసుకువెళ్లారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ ఎన్.వి.వి. సత్యనారాయణ పాల్గొన్నారు.

నామినేషన్లు నిల్

సోమవారం కూడా తూర్పు గోదావరి స్థానిక సంస్థల ఎంఎల్సి ఎన్నికలకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు దాఖలు కాలేదని రిటర్నింగ్ అధికారి జెసి ఇలాక్కియా ఓ ప్రకటనలో తెలిపారు.


స్మశాన వాటిక స్థలం కోరుతూ జెసీ ఇల్కాక్కియాకు వివరిస్తున్న ఎస్సి నాయకులు

స్పందనకు 237 అర్జీలు

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ కలెక్టర్ కార్యాలయ స్పందన సమావేశ మందిరంలో సోమవారం జరిగిన జిల్లాస్థాయి స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా, డిఆర్ఒ కె. శ్రీధర్ రెడ్డి, జడ్పి సిఇఒ ఎన్వివి సత్యనారాయణ, కెఎస్ఈజెడ్ ఎస్డిసి కె.మనోరమ, ఎస్సీ కార్పొరేషన్ ఇడి డీఎస్ సునీతలతో కలిసి ప్రజల నుంచి 237 అర్జీలు స్వీకరించారు. స్పందన పరిష్కార నివేదికకు అర్జీదారుని సమస్య పరిష్కారానికి సంబం ధించిన ఫోటోలను జత చేయాలని జేసీ అధికారులను ఆదేశించారు.

ఎస్సిలకు స్మశాన వాటిక స్థలాన్ని కేటాయించండి

- స్పందనలో ఫిర్యాదు చేసిన భోగాపురం దళితులు

దేశానికి స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు మా గ్రామంలో ఎస్సి కాలనీకి స్మశాన వాటిక లేదని కాకినాడ జిల్లా పిఠాపురం మండలం భోగా పురం గ్రామ సర్పంచ్ నేపాల వరలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ దళిత నాయకులు సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలాక్కియా కి ఫిర్యాదు చేశారు. అనంతరం సర్పంచ్ వరలక్ష్మి, దళిత నాయకుడు మూరా కరుణ, సాంబత్తుల ప్రసాద్ విలేకరులతో మాట్లాడుతూ పూర్వకాలం నుండి ఆ గ్రామంలో మతదేహాలను కాలవగట్టున పూడ్చి పెట్టడంతో వర్షాకాలం కాలువ గట్టు కోతకు గురై సమాధులు ఆనవాళ్లు లేకుండా కొట్టుకుపోతు న్నాయన్నారు. దీనిపై జేసీ ఇలాక్కియా సాను కూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో మూరా సూరిబాబు, బులుపే జయరాజు, పిట్టా లక్ష్మణస్వామి, దుమ్ముల సుబ్బారావు, పెను పోతుల రాజు, మడికి చిన్న, గంగాద్రి, నేతల నాగేశ్వర రావు పాల్గొన్నారు. **కాకినాడ కార్పొరేషన్** కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో మేనేజర్ కర్రి సత్యనారాయణ, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూమి అప్పగించాలని ఆందోళన


అసైన్డ్ భూములు అప్పగించాలని నినదిస్తున్న సిపిఎం నాయకులు, లబ్ధిదారులు

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు మండలం కోరంగిలోని సర్వేనెంబర్ 276/1, 276/30, 276 /37 , 276/ 38 వరకు గల 31 మంది లబ్ధిదారులకు చెందిన 69.60 ఎకరాల అసైన్డ్ భూమిని లబ్ధిదారులకు అప్పగిం చాలని సిపిఎం నాయకులు మోర్త రాజశేఖర్, టేకుమూడి ఈశ్వరరావు డిమాండ్ చేశారు. 1970లో ప్రభుత్వం లబ్ధిదారులకు ఇచ్చిన డి.ఫామ్ పట్టాలకు సంబంధించి పాత కోరంగికి చెందిన వెంటపల్లి వెంకటరమణ కోర్టులో వేసిన కేసుకుగాను 2022 ఆగస్టు 11వ తేదీన లోకాయుక్త ద్వారా తీర్పు లబ్ధిదారులకు అనుకూలంగా వచ్చిందని న్యాయవాది అయినాపురపు సూర్యనారాయణ అన్నారు. తీర్పు ప్రకారం వాటిని లబ్ధిదారులకు అప్పగించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసిన్న ప్పటికీ మండల స్థాయి అధికారులు చర్యలు చేపట్టలేదని న్యాయవాది తెలి పారు. ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసి 6 నెల లయినా మండల స్థాయి అధికారులు తాత్సారం చేస్తున్నారన్నారు. ఈ మేరకు అర్హులైన లబ్ధిదా రులకు వెంటనే వారి భూములు వారికి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు అసైన్డ్ భూముల్లో దిగి మా భూమిని మాకు ఇప్పించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు అయితాబత్తుల రామేశ్వరరావు, ఆర్.పి.ఐ నాయకులు పిట్ట వరప్రసాద్, లబ్ధిదారులు, వారి వారసులు వెంటపల్లి వెంకటరమణ, పోతురాజు ఆనందరావు, బోయిడి యతిరాజులు, సిద్ధన రామకృష్ణ, కొప్పుల బాలరాజు, చిక్కాల గనిరాజు పాల్గొన్నారు.

భూ కబ్జాపై చర్యలకు సిపిఎం వినతి

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలోని స్థానిక అగ్రహారం ప్రాంతంలోని భూ కబ్జాపై చర్యలు తీసు కోవాలని సిపిఎం నాయకులు సోమవారం తహశీల్దార్ పితాని త్రినాధ రావుకు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయ కులు కోనేటి రాజు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ పోరంబోకు భూమిని సిపిఎం ఆధ ర్యంలో ఇళ్ల స్థలాలు లేని పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చినట్టు తెలిపారు. ఆ తరువాత కాలంలో అనేక పోరాటాలు ప్రజలు నిర్వహిస్తే ప్రభుత్వం ద్వారా జిల్లా అధికారులు పట్టాలు ఇచ్చారం న్నారు. ఇటీవల కాలంలో సుమారు ఎకరం పైబడి కోర్టు ఆవరణ కింద ఉన్న ప్రభుత్వ భూమిని కొంతమంది రాజకీయ నాయకుల అండతో భూమి చదును చేసి గ్యావెల్ మట్టితో నింపివేశారన్నారు. ఈ ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయిం దంటూ గతంలో వినతిపత్రం కూడా అందజేశామన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అధికారులు తక్షణం స్పందించి సదరు భూమిని స్వాధీనం చేసుకుని ఇల్లు లేని అర్హులైన పేదలకు ఇవ్వాలని, లేదా ఇది ప్రభుత్వ భూమి అని బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం కబ్జా జరిగిన విషయంపై ప్రభుత్వం విచారణ జరుపుతున్నామని, కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోనున్నట్టు తహశీల్దార్ తెలిపినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోనేటి రాజు, కరణం విశ్వనాథం, కె. మణి,కె నాగేశ్వరరావు పాల్గొన్నారు.


తహశీల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు


కార్టూ'నిజం'

ఛార్జీల పెంపు... మన బాధ్యత కద్సార్..!!!


ఎస్ అగ్రహారంలో నిర్మాణంలో ఉన్న అంగన్వాడీ భవనంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న తరగతులు

అసంపూర్తి గదుల్లోనే తరగతులు

ప్రజాశక్తి -రౌతులపూడి

పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా వసతుల కల్పన ఆచరణలో కనిపించడం లేదు నాడు నేడు పేరిట అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన అవి పూర్తి కాకపోవడంతో విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు. తరగతి గదుల నిర్మాణం, సౌకర్యాల కల్పన, పాఠశాల సుందరీ కరణ వంటి పనులను నాడు నేడు ద్వారా చేప ట్టారు. మండలంలోని ఎస్. అగ్రహారం మూడు నుంచి పదవ తరగతి వరకు సుమారు 300 మంది విద్యార్థులు చదువుతుండగా పాఠశాలకు 8 గదులు మాత్రమే ఉండడంతో తరగతి గదులు సరిపోక స్కూలును ఆనుకొని ఉన్న అసంపూర్తి అంగన్వాడీ భవనంలోనే విద్యార్థులు చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. నాడు నేడు రెండవ విడతలో పది గదుల నిర్మాణ పనుల నిమిత్తం 1.30 కోట్లు నిధులు మంజూరు చేసినప్పటికీ నిధులు లేక పనులు ఆగిపోయినట్లు అధికారులు తెలుపుతున్నారు.


గోడపత్రికను ఆవిష్కరిస్తున్న డిఇఒ, ఇతర అధికారులు

22 నుంచి జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి - కాకినాడ

ఎఎంజి ఉన్నత పాఠశాలలో ఈ నెల 22, 23 తేదీలలో జరగనున్న కాకినాడ జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ను విజయవంతం చేయాల్సిందిగా డిఇఒ కె.ఎన్.వి.ఎస్ అన్నపూర్ణ కోరారు. ఈ సందర్భంగా తన కార్యాలయంలో ఆమె సోమవారం గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సైన్స్ ఫేర్లో 21 మండలాల నుండి ఎంపికైనా 105 ప్రాజెక్టులు ప్రదర్శిస్తారన్నరు. ఈ ప్రదర్శన నుంచి 10 ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాకినాడ ఉప విద్యా శాఖా ధికారి ఆర్ జె డి రాజు, జిల్లా సైన్స్ అధికారి ఎం.శ్రీనివాస్ వినీల్, అసిస్టెంట్ డైరెక్టర్ పి.నాగేశ్వరరావు, పరిక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్, ఎస్.ఎస్.ఎ ఐ.ఇ కోఆర్డనేటర్ చామంతి నాగేశ్వరరావు, జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయ కర్త కేసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తారకరత్నకు సంతాపం

ప్రజాశక్తి - గండేపల్లి


తారకరత్న చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న గండేపల్లి టిడిపి నాయకులు

గండేపల్లిలో ఎన్టీఆర్ గ్రౌండ్లో గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్రావు గ్రామ పార్టీ అధ్యక్షులు యల మాటి కాశి ఆధ్వర్యంలో నందమూరి తారకరత్న అకాల మరణానికి చింతిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తారకరత్న తెలుగు దేశం పార్టీలో కొన సాగుతూ మరింత స్థాయికి ఎదిగే సమయంలో ఇటువంటి సంఘటన జరగడం చాలా బాధాకరమని వారు తెలిపారు కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు, బొల్లంరెడ్డి రామకృష్ణ, వెంపాటి రాజు, ఆళ్ల సత్తిబాబు, ఉప్పలపాటి సత్తిబాబు, పైల వెంకన్న, కంటిపూడి జిమ్మీ, కంటిపూడి సూరిబాబు, వెంపాటి సతీష్, కంటిపూడి సతీష్, వెంపాటి రాంబాబు, కొమ్ముకూరి శ్రీను, తెల్ల మేకల బూరయ్య, ముంగర విష్ణు, పల్లి రాఘవరెడ్డి, బూగత నూకరాజు, ఇనప కోళ్ల సంజీవయ్య, పల్లి సత్యనారాయణ రెడ్డి, మీసాల రాంబాబు, జంగా రామకృష్ణారెడ్డి, గుర్రం ఏసురత్నం, తదితర గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

గుర్తుతెలియని వాహనం ఢీకొని లారీ క్లీనర్ మృతి

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండలం మురారి గ్రామ శివారుణ న్యూ అన్నపూర్ణ హోటల్ సమీపంలో సోమవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వాహనం ఢీకొని లారీ క్లీనర్ మృతిచెందినట్లు గండేపల్లి ఎస్ఐ గణేష్‌కుమార్ తెలిపారు. సోమవారం తెల్లవారు జాము సుమారు రెండు గంటల సమయంలో కోడిగుడ్ల లోడుతో జంగారెడ్డి గూడెం నుండి కలకత్తా వెళుతున్న లారీ ఆపి, లారీ క్లీనర్ మారాసు దుర్గా ప్రసాద్ (32) మురారి న్యూ అన్నపూర్ణ హోటల్ ఎదురుగా గల పాన్‌షాప్ వద్దకు వెళ్లేందుకు రోడ్ దాటుతుండగా జగ్గంపేట వైపు నుండి రాజమండ్రి వైపు వెళుతున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడిక అక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ గణేష్ కుమార్ తెలిపారు. మృతదేహాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించామన్నారు. శవపంచనామా జరిపి మృతదేహాన్ని అతని బంధువులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు. తణుకు పట్టణానికి చెందిన దుర్గా ప్రసాద్ బావమరిది ఇచ్చిన ఫిర్యాదుపై ఎస్ఐ గణేష్ కుమార్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మోటార్ సైకిల్ దొంగ అరెస్టు 28 వాహనాల స్వాధీనం

ప్రజాశక్తి - కాకినాడ క్రైమ్

మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ఒక దొంగను అరెస్ట్ చేసి రూ.15 లక్షల విలువైన 45 మోటార్ సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం వాడపల్లి గ్రామానికి చెందిన కోరాడ వెంకటేశులు పాత నేరస్థుడే. గత కొంతకాలంగా ఇతను మోటార్ సైకిల్ దొంగతనాలు పాల్పడుతున్నాడు. వెంకటేశులు చెడు అల వాట్లకు బానిసై సులభంగా డబ్బులు సంపాదించాలని ఆశతో కాకినాడ, మండపేట, కడియం, రాజమ హేంద్రవరం, తణుకు, ఏలూరు తదితర ప్రాంతాల పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడ్డాడు. ఈ వివరాలను ఎఎస్‌పి పి.శ్రీనివాస్ మీడియా వివరించారు.

నలుగురి రిపోర్టర్లపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు

ప్రజాశక్తి-గోపాలపురం

నలుగురు ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లపై గోపాలపురం పోలీస్ స్టేషన్లో ఎస్సి, ఎస్‌టి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కె.రామకృష్ణ తెలిపారు. మండలంలోని వాదాలకుంట గ్రామానికి చెందిన పాముల నాగేంద్రబాబు హెచ్‌ఎం టివి ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్‌గా పని చేస్తున్నారు. ఇతర ఛానల్లో పని చేస్తున్న సున్నం శ్రీహరి, పథ్వి, ప్రసన్నకుమార్, ఉప్పునపల్లి ప్రసాద్ నాగేంద్రబాబు గురించి తన ఛానల్ యజమాన్యానికి చెడుగా చెప్పారని మనస్తాపానికి గురయ్యాడు. ఇంటి దగ్గర నుంచి వెళ్లిపోయి గోదావరిలో దూకగా దగ్గర్లోని జాలర్లు రక్షించి కొవ్వూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్చారు. దీంతో బాధితుడు నాగేంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

తల్లి మందలించిందని యువతి ఆత్మహత్య

ప్రజాశక్తి-తాళ్లపూడి

సెల్ ఫోన్ చూడవద్దని తల్లి మందలించిన కారణంగా యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన తాళ్లపూడి మండలంలో జరిగింది. తాళ్లపూడి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తాడిపూడి గ్రామానికి చెందిన ముక్కవరపు సాయి అఖిల (20) తరచూ సెల్ చూస్తున్న కారణంగా తల్లి వెంకటరమణ మందలించింది. దీంతో ఆదివారం సాయంత్రం యువతి గుళికలు మింగింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను 108 వాహనంలో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆసుపత్రి సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాళ్లపూడి ఎఎస్ఐ డివి.ప్రసాద్‌బాబు కేసు దర్యాప్తు చేస్తున్నారని ఎస్ఐ కెవి.రమణ తెలిపారు.

ఇసుక లారీ సీజ్

ప్రజాశక్తి-తాళ్లపూడి

ఎటువంటి బిల్లులు లేకుండా 18 టన్నుల ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న లారీని సీజ్ చేసినట్లు తాళ్లపూడి ఎస్ఐ కెవి.రమణ తెలిపారు. జెపి కంపెనీ ఉద్యోగి డి.ఆనంద్ సోమవారం మండలంలోని గజ్జరం గ్రామం వద్ద జరిపిన తనిఖీల్లో పాత బిల్లుతో ఇసుకను రవాణా చేస్తున్నట్లు గుర్తించి ఫిర్యాదు చేశారన్నారు. దీంతో కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - సీతానగరం

రోడ్డు పనుల నిమిత్తం రాజంపేట నుంచి బొబ్బిల్లంకకు కాంక్రీటు లోడుతో వెళుతున్న లారీ సోమవారం ప్రమాదానికి గురయ్యింది. రాజంపేట రోడ్డు ప్రక్కన ప్లాంట్ నుంచి బయల్దేరిన కాంక్రీటు లారీ మునికూడలిలో రోడ్డు గతుకుల్లో పడి ముందున్న కుడివైపు చక్రం ఊడిపోయింది. దీంతో భారీ ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. భారీ వాహనాలు పరిస్థితే ఇలా ఉంటే చిన్న వాహనాలపై ప్రయాణం చేయాలంటే వాహనదారులు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు.

ఆర్‌డిఒ స్పందనలో 15 దరఖాస్తులు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ఆర్‌డిఒ జె సీతారామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని పలు గ్రామాల నుండి సమస్యల పరిష్కారం కోరుతూ 15 దరఖాస్తులు అందజేశారు. ఈ దరఖాస్తులపై ఆర్డీవో సీతారామారావు మాట్లాడుతూ ఈ దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించి అర్జీదారులకు తెలియజే యాలని సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు. క

ఆలయానికి ఊయల అందజేత

ప్రజాశక్తి-కడియం

ప్రసిద్ధిగాంచిన కడియం శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయానికి బిజెపి నేత ఆకుల శ్రీధర్ రూ.30 వేల విలువైన ఊయల అందించారు. ధర్మకర్తల మండల చైర్మన్ రావిపాటి సత్యనారాయణ మూర్తి, ప్రధాన అర్చకులు అప్పలి శ్రీమన్నారాయణ, ఆలయ ఇఒ వివి.శ్రీనివాస్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, గెడ్డం శివ, వేదాంతం చక్రపాణి, చిక్కాల ఈశ్వరరావు, అధికారి నరసింహారావు, వట్టికూటి మధు, గారపాటి తాతబ్బాయి, బోణం గంగాధర రామారావు, తాడాల వెంకటేష్, పాల్గొన్నారు.

రాజు మృతిపై విచారణ జరిపించండి

- వర్క్ మెన్ కాంపెన్సేషన్ యాక్ట్ అమలు చేయాలని సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక వాలుతిమ్మాపురం రహదారిలోని పట్టాభి ఆగ్రో పరిశ్రమలో డ్యూటీలో ఉండగా మరణించిన కార్మికుడు రాజు మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని సిఐటియు డిమాండ్ చేసింది. సోమవారం సిఐటియు పెద్దాపురం మండల అధ్యక్ష, కార్యదర్శులు గడిగట్ల సత్తిబాబు, దారపు రెడ్డి క్రాంతి కుమార్ లు మాట్లాడుతూ రాజు మృతిపై యాజ మాన్యం వింత వాదనలు చేస్తోందన్నారు. కార్మికుడికి కనీసం కంపెనీ నుండి పీఎఫ్, ఈఎస్ఐ కట్టలేద న్నారు. వర్క్ మెన్ కాంపెన్సేషన్ యాక్ట్‌లో ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్ కేసు నమోదుచేసి పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. నిత్యం ప్రమాదాలకు కారణ మవుతున్న కంపెనీలపై అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. జీరాగంపేటలో కార్మికులు మృతి చెందిన ఘటన మరువకముందే పట్టాభి ఆగ్రో పరిశ్రమలో కార్మికుడు మృతిచెందడం కార్మిక వర్గానికి ఆందోళన కలిగిస్తోందన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ వర్క్ మెన్ కాంపెన్సేషన్ యాక్ట్ ప్రకారం మృతుడు గోరిశెట్టి రాజు కుటుంబానికి న్యాయం జరగాలని విజ్ఞప్తి చేశారు. సంఘటనపై పరిశ్రమ యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

ఆదిత్యలో అపోలో వైద్య శిబిరం

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం నేత్ర త్వంలో అపోలో సన్ షైన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రిన్సిపాల్ డోలా సంజయ్ ప్రారంభించారు. వైద్య శిబిరంలో విద్యార్థులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. పలు రకాలైన ఆరోగ్య సమ స్యలపై విద్యార్థులకు అవగాహనకల్పించి, రానున్న వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ పిఒ, వాలంటీర్లు పాల్గొన్నారు

పోరాడి ఓడిన ఆంధ్ర జట్టు

- లీగ్ దశలోనే ఇంటి ముఖం
- ఉత్తరాఖండ్ పై పంజాబ్ విజయం
- కొనసాగుతున్న హాకీ పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఉత్తరప్రదేశ్ పై చివరి వరకు పోరాడి ఒక గోల్ తేడాతో క్వార్టర్స్‌కు చేరకుండానే ఆంధ్ర టీమ్ ఇంటి ముఖం పట్టింది. కాకినాడ జిల్లా ప్రాధికార సంస్థ మైదానంలో 13వ ఇండియా సీనియర్ మహిళా జాతీయ ఛాంపియన్షిప్ పోటీలు సోమవారం కూడా కొనసాగాయి. పంజాబ్ - ఉత్తరాఖండ్ జట్ల మధ్య పోరు ఆసక్తి కలిగించింది. పంజాబ్ జట్టు ఉత్తరాఖండ్ జట్టుపై రెండు గోల్స్ సాధించి గెలుపు దక్కించుకుంది. చివర వరకు పోరాట పటిమ ప్రదర్శిం చిన ఉత్తరాఖండ్ ఒక గోల్ కూడా సాధించ కుండానే పంజాబ్ చేతుల్లో చిత్తుగా ఓడిపోయింది. ప్రేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా పంజాబ్ జట్టు సరదీప్ కౌర్ ఎంపికయింది. ఉత్తం ప్రదేశ్‌పై ఆంధ్రప్రదేశ్ జట్టు చివరి వరకు పోరాడి ఇంటి ముఖం పట్టింది. మొదటి అర్ధభాగంలోనే రెండు గోల్స్ సాధించి ఉత్తరప్రదేశ్ పై ఆంధ్ర జట్టు పట్టు సాధించిన తరువాత ఉత్తరప్రదేశ్ ఏకధాటిగా రెండు గోల్స్ వేసి స్కోరును సమానం చేసింది. అయితే ఉత్తరప్రదేశ్ ఇచ్చిన రెండు పెనాల్టీ కార్నర్లను సద్వినియోగం చేసుకోవడంలో ఆంధ్ర టీం విఫలమయింది. మ్యాచ్ ముగిసేందుకు ఒక నిమిషం సమయం ఉందన్న సమయంలో గోల్ కీపర్ ఇచ్చిన స్ట్రోక్‌ను పెనాల్టీ కార్నర్‌గా మలుచుకున్న ఉత్తర ప్రదేశ్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలచుకుని 3-2 ఆధిక్యత సాధించింది. చివరి అర్ధ నిమిషంలో గోల్ వేసి ఆదిత్య సంపాదించుకున్న ఉత్తరప్రదేశ్ టీం విజయం సాధించి క్వార్టర్ ఫైనల్స్‌కు అడుగు పెట్టేందుకు మరొక అడుగు ముందుకు వేసింది. అయితే ఇప్పటివరకు జరిగిన స్కోరు వివరాలను బట్టి నేడు క్వార్టర్స్‌కు ఎవరు వెళ్తారు అనేది తేలనుంది.



ఆంధ్రప్రదేశ్- ఉత్తరప్రదేశ్ టీమ్ ల మధ్య మ్యాచ్

మృత్యువాత పడిన పందుల పరిశీలన

-ప్రజాశక్తి వార్తకు స్పందించిన వెటర్నరీ డాక్టర్ సుప్రియ

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో పోలవరం కాలవలో సుమారు 20 పందులు మృత్యువాత పడి ఉండడంపై ప్రజాశక్తి పత్రికలో వచ్చిన కథనానికి వెటర్నరీ డాక్టర్ సుప్రియ స్పందించారు. సోమవారం ఉదయం ఆ గ్రామానికి వెళ్లి పరిశీలించి గ్రామంలో పందులు ఎవరీ అనే వాటిపై ఆరా తీశారు. అయితే ఆ గ్రామస్తులు కొంతమంది పందులు పొలాల్లో చేరి పంట నష్టం చేస్తున్నాయని అందువల్ల అక్కడున్న రైతులు మందు పెట్టడం వల్ల చనిపోయి ఉండవచ్చని వాటిని తీసుకొచ్చి అక్కడ పడేసి ఉంటారని కొంతమంది ఆరోపిస్తున్నారని ఆమె తెలిపారు. పూర్తిస్థాయిలో అవి ఎవరివి దానిపై ఆరా తీస్తున్నామన్నారు. వైరస్ వచ్చి చనిపోయిన పందులను పందులు పెంపకం దారులు పాడేసి ఉండవచ్చని మరికొందరు చెబుతున్నారని తెలిపారు. దీనిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు దీనిపై సంబంధిత అధికారులు ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వైసిపి హయాంలో ప్రతి కుటుంబానికీ మేలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మేలు చేశారని ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ అన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా గృహ సారథులతో తాళ్లరేవులో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. మార్చి 18 నుంచి 25వ తేదీ లోపు జగనన్న చేసిన అభివృద్ధిపై ప్రతి గృహ సారథి 50 నుంచి 55 ఇళ్లప్రచారం చేయాల న్నారు. దీనికి అవసరమైన స్టిక్కర్లు, సామాగ్రి త్వరలో అందజేస్తామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రూ.1200 కోట్లతో 92 శాతం మంది లబ్ధిదారులకు మేలు చేకూర్చా మన్నారు. ప్రతి పథకం మహిళలకే ఇస్తున్నందున ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేయడంలో మహిళా గృహ సారథులు ముఖ్యపాత్ర వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాయుడు సునీత, వైస్ ఎంపీపీలు ధూళిపూడి నాగేంద్రప్రసాద్, కొపనాతి లలిత, స్థానిక సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసిని దేవి, ఎంపీటీసీలు చిట్టూరి లలిత పద్మ, నంది కోళ్ల శ్రీదేవి, రచ్చ ముత్యాలు, జడ్‌పి మాజీ చైర్మన్ దున్న జనార్ధన రావు, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రైల్వే ఆస్తుల జోలికి వస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం జి.మేడపాడు గ్రామం సచివాలయం వద్ద సోమవారం రైల్వే రక్షణ దళం ఎస్ఐ పి.రామకృష్ణ, ఎఎస్ఐ వరప్రసాద్‌లు రైల్వే చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నడుస్తున్న రైళ్ళపై రాళ్ళు రువ్వడం, రైల్వే ఆస్తులు, ప్రాంతాల వద్ద మద్యం సేవించి అమానుషంగా ప్రవర్తించడం సరికాదని, అటువంటి చర్యలకు రైల్వే చట్టాల్లో కఠిన మైన శిక్షలు ఉంటాయన్నారు. పలు అంశాలపై గ్రామస్తులకు వారు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జి.మేడపాడు గ్రామ సర్పంచి పటాని దేవి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సీనియర్ వైసిపి నాయకుడు మోరంపూడి రంగా, గ్రామ కార్యదర్శి రామకృష్ణ, ప్రజలు, రైల్వే స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామస్తుల డిమాండ్లు నెరవేరుస్తాం

ప్రజాశక్తి -రౌతులపూడి:

గ్రామస్తుల డిమాండ్‌లను నెరవేరుస్తామని క్వారీ క్రషర్ యజమానులు, ప్రతినిధులు హామీ ఇచ్చారు. రౌతులపూడి మండలంలోని మల్లంపేట గ్రామంలో సోమవారం ఆ గ్రామ సమీపంలో ఉన్న స్టోన్ క్రషర్ యజమా నులు, క్వారీ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో గ్రామస్తులు పలు డిమాండ్లను తెలియజేశారు. రోజు మూడు విడతలగా రోడ్డు వెంబడి వాటరింగ్ చేయాలని. ప్రతి లారీ బాడీ కంటే ఎక్కువ లోడు వేయకూడదని. గ్రామంలో ఉన్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం, 50 అడుగులలోతు కంటే ఎక్కువ రిగ్గింగ్ చేయకూడదని, 2000 అడుగులు కంటే ఎక్కువ బ్లాస్టింగ్ చేయకుండా చూడాలని అంటూ పలు డిమాండ్లను క్వారీ ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు. తమ డిమాండ్లు ను పరిష్కరించకపోతే గ్రామం మీదగా వాహనాలను తిరగనీయమని గ్రామస్తులు హెచ్చరించారు నెల రోజులలో గ్రామస్తుల డిమాండ్లను నెరవేరుస్తామని క్వారీ క్రషర్ ప్రతినిధులు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. సమావేశంలో జడ్‌పిటిసి గొల్లు లక్ష్మణమూర్తి. వైసిపి మండల అధ్యక్షుడు శ్రీను, గ్రామ నాయకులు పోలుపర్తి తాతాజీ, శ్రీరాంరెడ్డి శ్రీను. శ్రీరాంరెడ్డి బుల్లబ్బాయి తదితరులు ఉన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

వ్యాపార అవసరాలకు రుణాలు పొందిన మహిళలు ఆ సొమ్మును జీవనోపాధి నిమిత్తం వెచ్చించి కుటుంబ ఆదాయం పెంపొందించు కోవాలని జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కాలాబత్తుల సుజాత అన్నారు. సోమవారం ఆమె మహిళ సమాఖ్యకు వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మహిళ మండలి సమాఖ్య పనితీరు గురించి సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. గ్రామ సంఘ సహాయకులను కలసి, వివిధ రంగాల్లో మహిళల ఎదుగుదలను ప్రోత్సహిం చాలని సూచిం చారు. ఈ సమావేశంలో అధ్యక్షురాలు పి.లక్ష్మి, సెక్రటరీ పద్మావతి, కోశాధికారి యు.సుబ్బలక్ష్మి, ఎపిఎం రత్నకుమార్, సిసిలు శేషారత్నం, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కెవిఎస్ కళాశాలలో టిబి పక్షోత్సవాలు

ప్రజాశక్తి- గోకవరం

గోకవరం కెవిఎస్ డిగ్రీ కళా శాలలో టిబి పక్షోత్సవాల్లో భాగంగా ఎంపిహెచ్ఇఒ వైయస్ రాయుడు ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ పివి.ప్రసాద్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ప్రజల్లో వ్యాప్తి చెందుతున్న కొన్ని రోగాలు ఏ విధంగా గుర్తించాలో వివరించారు. నిమోనియా సంబంధమైన వ్యాధులు టిబిలోకి దించకుండా ఏ విధంగా గుర్తించాలనే అంశంపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం కోసం వైద్య ఆరోగ్య శాఖ ఇటువంటి కార్యక్రమాలు చేపట్టినట్టు చెప్పారు. టిబి లక్షణాలు, పరీక్షలు, ప్రభుత్వాసుపత్రిలో అందించే సేవలు, చికిత్స వివరాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీనివాస్, అధ్యాపకులు బాబూరావు, అబ్బులు, రాంబాబు, ఆరోగ్య సిబ్బంది పవన్, రమణ విద్యార్థులు పాల్గొన్నారు.

తలసేమియా బాధితురాలికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

తలసేమియా వ్యాధితో బాధ పడుతున్న స్థానిక శాటిలైట్ సిటీకి చెందిన ఆటో డ్రైవర్ రాజేష్ దంపతుల కుమార్తె సిహెచ్.మాధురికి వైద్య చికిత్స నిమిత్తం రూ.15 లక్షలు అందజేసినట్టు కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ మాధవీలతను మాధురి తల్లితండ్రులు సిహెచ్.రాజేష్, చందన భాను కలిసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ చిన్నారి వైద్య ఖర్చుల కోసం ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షలు, సిఎంఆర్‌ఎఫ్ కింద రూ.5 లక్ష తో పాటు వైద్య చికిత్స అనంతరం మరో రెండు లక్షలు అందిస్తామన్నా. ప్రతినెలా రూ.10 వేలను పెన్షన్‌గా అందిస్తున్నట్టు చెప్పారు.

ఆదిత్యలో ప్రాజెక్టు ఎక్స్‌ఫో

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ఒక రోజు ప్రాజెక్ట్ ఎక్స్‌పో ఈవెంట్‌ను నిర్వహించినట్లు విభాగాధిపతి డాక్టర్ ఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు 40 బందాలుగా పోస్టర్లు, నమూనాతో తమ వినూత్న ఆలోచనలు అద్దంపట్టే విధంగా ప్రద ర్శించిన ప్రాజెక్ట్ ఎక్స్‌ఫో ఆద్యంతం విజ్ఞానదాయకంగా సాగింది. కళాశాల సివిల్ విభాగాధిపతి ప్రొఫసర్ నాగసాయి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యా ర్థుల నూతన ఆవిష్కరణలలో అత్యుత్తమ ప్రాజెక్ట్‌లను ఎంపిక చేశారు కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, వివిధ విభాగాల డీన్‌లు, హెచ్ఓడీలు, సివిల్ ఇంజినీరింగ్ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేట్లపాలెంలో అన్నదానం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం వేట్లపాలెం-పెద్దాడ రోడ్డులో వేంచేసియున్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ కమిటీ నాయకులు, గ్రామస్తులు, దాతల సహకారంతో సుమారు 15వేల మందికి మంగళవారం భారీ అన్నదానం నిర్వహించారు. తొలుత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పెద్దాపురం నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జి దవులూరి దొరబాబు మహా అన్నదానం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి రామ్ ప్రసాద్, మాజీ ఉప సర్పంచ్‌లు గోలి వెంకట్రావు, వల్లూరి శ్రీనివాసు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మోరంపూడి రంగా పాల్గొన్నారు.